9. యేసునందే రక్షణభాగ్యం - యేసునందే నిత్యజీవం
యేసునందే ఆత్మశాంతి - యేసునందే మోక్షభాగ్యం ॥లేచి॥

10. పాపులకై వచ్చినాడు - పాపులను కరుణించాడు
పాపులను ప్రేమించానాడు - ప్రాణదానము చేసినాడు ॥లేచి॥

# 688

ప॥ వెండి బంగారములకన్న - యేసుని కలిగియుండెదము
వెలగల బూషణములకన్న - యేసుని కలిగియుండెదము

1. అడవిరాజు తన పిల్లలను - లేమి కలిగి ఆకలిగొనును
దేవుని ఆశ్రిత జనులకు ఎప్పుడు - మేలులు కొదువై యుండవుగా ॥వెండి॥

2. మన ప్రభువుండు మహదేవుండు - ఘనమహోత్యము గలరాజు
రక్షణ కర్త ప్రధానకాపరి- ఆయన మేపెడి గొఱ్ఱెలము ॥వెండి॥

3. వారి గుఱ్ఱములు రథములను - బట్టి జనులు గర్వించెదరు
మనమైతే మన దేవుని నీతి - న్యాయములను శ్లాగించెదము ॥వెండి॥

# 689

1. సర్వకృపానిధియగు ప్రభువా - సకల చరాచర సంతోషమా
స్తోత్రము చేసి స్తుతించెదము - సంతోషముగ నిను పొగడెదము ॥సర్వ॥

ప॥ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయా
హల్లెలూయ యని పాడెదను ఆనందముతో నేను సాగెదను

2. ప్రేమించి నన్ను వెదకితివి - ప్రీతితో నన్ను రక్షించితివి
పరిశుద్ధముగ జీవించుటకై - పాపిని నన్ను కరుణించితివి ॥సర్వ॥

3. అల్పకాల శ్రమలనుభవింప - అనుదినము కృపనిచ్చితివి
నాధుని అడుగుజాడలలో - నడుచుటకు నను పిలిచితివి ॥సర్వ॥

4. మరణ శరీరము మార్పునొంది - మహిమ శరీరము
పొందుటకై - మహిమాత్మతో నన్ను నింపితివి - మరణ భయములను
తీర్చితివి ॥సర్వ॥



# 690

ప॥ సర్వమేసు వే నాకు సర్వమేసు వే - సర్వదుఃఖ పరిహార -
సర్వమేసు వే - జీవమన్ - సజీవమున్ - సర్వమేరసునికి
దాయమే భావశుద్ధి - భాగ్యమొసగు భాస్కరుండేసుడే

1. సర్వమేసు వే నాకు సర్వ సర్వమేసువే
మాయలోకమందు మాకు - మాన్యుడేసుడే -
మా యాయువు కాలమందు - జీవమందు శోధనన్
నింద బాధలందు - విజయ మొసగు వంధ్యుడేసుడే ॥సర్వ॥

2. పావనాత్ముడే - యేసు వరంధాము - డే
పావనచరితుండు యేసు - పతితపావనుడే
పావమున్ హరించు పరమ - పావనుండు యేసుడే
పంచగాయ - మొందిన - పరమావతారదుడేసుడే ॥సర్వ॥

3. ఘోరపాపినే - నేను ఘోరపాపినే
ఘోరపాప నిర్యాణంబు - లందింపజేసెన్
పారగా నీ జీవరక్తం - గోరిమమ్మునందరిన్
పాపమిత్రులుగా చేయ - ప్రావుగోరియుంటిమి ॥సర్వ॥

# 691

ప॥ సాగిలపడి మ్రొక్కెదము - సత్యముతో - ఆత్మతో
మనప్రభు యేసుని - ఆ ఆ ఆ ॥సాగి॥

1. మోషేకంటె శ్రేష్ఠుడు - అన్ని - మోసములనుండి - విడిపించున్
వేషధారులను ద్వేషించున్ - ఆశతో - మ్రొక్కెదము ॥సాగి॥

2. అహరోనుకంటె శ్రేష్ఠుడు - మన ఆరాధనకు పాత్రుండు
ఆయనే ప్రధాన యాజకుడు - అందరము - మ్రొక్కెదము ॥సాగి॥

3. ఆలయముకన్న - శ్రేష్ఠుడు - నిజ - ఆలయముగ తానే యుండెన్
ఆలయము మీరేయనెను - ఎల్లకాలము మ్రొక్కెదము ॥సాగి॥

4. యోనాకంటె శ్రేష్ఠుండు - ప్రాణ - దానముగా తను అర్పించెన్
మానవులను విమోచించెన్ - ఘన పరచి మ్రొక్కెదము ॥సాగి॥